|| ॐ || శ్రీ గురు చరణ కమలేభ్యో నమః ||卐 ||



# శ్రావణ సోమవార సాధనలు



స్థలం:- శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, హైదరాబాద్ (తెలంగాణ రాజ్యం)

**మొదటి సోమవారము, ది.27-07-2020 :-** పారద శివలింగము యొక్క సంక్షిప్త పూజ చేసి, క్రింది మంత్రము 1100 మార్లు రుద్రాక్షమాలతో జపించాలి.

మంత్రం :- **॥ ఓం నమ: శివాయ ॥**

ప్రదోష సమయంలో 4:30 నుండి 6:30 వరకు ఎర్రగన్నేరు, బిల్వపత్రము, కమలబీజాలు, నెయ్యి కలిపి 1000 ఆహుతులు ఇచ్చినచో శివభగవానుని కృప పొంది మనస్సులోని కోరిక నెరవేరుతుంది.

**సామగ్రి :-** పారద శివలింగము, రుద్రాక్ష మాల

---

**రెండవ సోమవారము, ది.03-08-2020 :-** పారద శివలింగము యొక్క సంక్షిప్త పూజ చేసి, క్రింది మంత్రము 1008 గులాబీ పుష్పాలు మధ్యాహ్న సమయములో తెల్ల జిల్లేడు ఆకులు 108 మరియు ప్రదోష కాలములో బిల్వపత్రములు సమర్పించినచో కుబేర సమానంగా ధన ప్రాప్తి కలుగుతుంది.

మంత్రం :-

**॥ ఓం నమ: శివాయ కుబేరాయై ధనధాన్య సమృద్ధి మే దేహి దాపయ స్వాహా ॥**

ఈ విధంగా 11 రోజులు చేసినచో కుబేర సిద్ధి పొంది, ధనవంతులవుతారు.

**సామగ్రి :-** సిద్ధి పారద శివలింగము, రుద్రాక్ష మాల

---

**మూడవ సోమవారము, ది.10-08-2020, శివశక్తి సాధన :-** సాధకులు ప్రాత: కాలములో గాని, సాయంత్రము గాని పసుపు రంగు వస్త్రాలు ధరించి, ఉత్తర దిశ వైపు ముఖము చేసి కూర్చుని, శివశక్తి యంత్రమును తమ ముందు ఒక పాత్రలో పెట్టుకొని, దానిపై పారద శివలింగము స్థాపించి, సంక్షిప్త పూజ చేసి శివలింగము యొక్క నాలుగు వైపుల నాలుగు దీపాలు పెట్టి, అవి సాధన అయ్యేవరకు వెలిగేట్టు చూసుకోవాలి. గురు చిత్రము స్థాపించి, సంక్షిప్త పూజ చేసి, 5మాలలు గురు మంత్రము జపించి, తర్వాత 51 మాలలు శివశక్తి మాలతో క్రింది మంత్రము జపించాలి. సాధన పూర్తి అయ్యేలోపు ఎవరైనా దివ్యమైన వ్యక్తి రావచ్చు. ఆయనను గౌరవ పూర్వకంగా ఆహ్వానించి, ఫలములు సమర్పించి, ఆశీర్వాదము తీసుకోవాలి. ఈ సాధన ఇంద్రకృత శివశక్తి సాధన.

మంత్రం :-

**॥ ఓం శం ఖం ఖం అదృశ్య బ్రహ్మాండ సిద్ధి ఈ సౌ: ఔ: ఓం ॥**

సాధకులకు ఈ సాధన ద్వారా అన్ని కార్యములలో సఫలత కలుగుతుంది.

**సామగ్రి :-** శివశక్తి యంత్రము, పారద శివలింగము, శివశక్తి మాల

**నాల్గవ సోమవారము, ది.17-08-2020 :-** ఈ శివలింగాన్ని పడుకునేటప్పుడు తలవైపు పెట్టుకున్నచో అదే రాత్రి మీ జీవితములోని సమస్యలకు సమాధానము దొరుకుతుంది. ధనాగమనమునకు మార్గము దొరుకుతుంది.

మంత్రం :-

**॥ ఓం నమో భగవతే రుద్రాయ కల్పలేపాంజనం దర్శయ దర్శయ స్వాహా ॥**

**సామగ్రి :-** స్ఫటిక శివలింగము, రుద్రాక్ష మాల

---

**సోమవతీ అమావాస్య సాధన :-** సోమవారము రోజు అమావాస్య వస్తే సోమవతి అమావాస్య అంటారు. ఈ రోజు శత్రు శమన ప్రయోగము చేసినచో లాభదాయకము. సాధకులు ఏ కారణము వల్ల చింతితులవుతారో దానినే శత్రువు అంటారు. దానిని తొలగించుకోవటానికి తెలుపు వస్త్రాలు ధరించి, దక్షిణ దిశవైపు ముఖము చేసి, ఎరుపు వస్త్రముపై చింతకు కారణము లేదా శత్రువు పేరు వ్రాసి, దానిపై శత్రు దమన యంత్రము పెట్టి మంత్రము విజయగుటిక, పారద శివలింగము స్థాపించి, సంక్షిప్త పూజ చేసి, క్రింది మంత్రము కేవలము 5 మాలలు జపించాలి.

మంత్రం :-

**॥ ఓం క్లీం శత్రుదమనాయ ఫట్ ॥**

జపము పూర్తి అయిన తర్వాత శివలింగాన్ని పూజా స్థానములో ఉంచి, మిగతా సామగ్రిని అడవిలో లేదా నిర్జన స్థానములో వదిలేయాలి. సాధకుల చింత దూరమవుతుంది.

**సామగ్రి :-** శత్రు దమన యంత్రము, విజయ గుటిక, పారద శివలింగం, రుద్రాక్ష మాల.

భవదీయులు

ఉదయ్‌దత్త జోషి

శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, # 4-8-438,

రామ మందిరం వెనుక, గౌలిగుడ, హైదరాబాద్ - 500 012 (తె)

ఫోన్ : 040-24732434, సెల్ : 09440782655, 09849069834

email-udaydattjoshi@gmail.com - www.omnikhilam.com